TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 164   గురువారం 06-02-2025   పేజీలు :06   వేల : 05/-

## క్రికెటర్ గొంగిడి త్రిషకు రూ.కోటి నజరానా

## ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 05** :అండర్-19 ప్రపంచ కప్ లో అద్భుతంగా రాణించిన క్రికెటర్ గొంగడి త్రిషను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. జట్టును విజయ తీరాలకు చేర్చిన ఆమెకు రూ.కోటి నజరానాను ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల సీఎం నివాసంలో త్రిష ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భవిష్యత్ లో దేశం తరుపున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఇదే సమయంలో అండర్ 19 వరల్డ్ కప్ టీం మెంబర్ తెలంగాణ కు చెందిన ధృతి కేసరి కి రూ.10 లక్షలు, టీం హెడ్ కోచ్ నౌషీన్,ట్రైనర్ షాలినికి పది లక్షల చొప్పున నజరానాను ప్రకటించారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ



ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, సీఎం సెక్రటరీ షానవాజ్ ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నివారణకు

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**హైదరాబాద్, జనవరి 05** : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను బుధవారం తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సామాజిక బాధ్యతగా సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు ప్రయత్నించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు జర్నలిస్టు సంఘాలు ఇందు కోసం కృషి చేయాలని కోరారు. ఈ 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని



కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యు జె) తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనతో తెలంగాణ వైపు చూస్తున్న దేశం

- సామాజిక న్యాయానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- సామాజిక, ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయాల్లో కుల గణన సర్వే సమాచారం వాడుతాం
- కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు.
- కులగణన జరుగొద్దని కుట్ర దారులు చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలకు కృతజ్ఞతలు
- శాస్త్రీయంగా కుల గణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కుల గణనకు మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు



**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 05** : కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు.సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1, 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు.ఈ సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్దతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే ప్రక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

## ఢిల్లీలోఅసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు

## వినియోగించుకున్నరాహుల్ గాంధీ

**న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 05** : దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా.. ఢిల్లీ ప్రజలు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. పలువురు రాజకీయ నాయకులు కూడా తమ ఓటును వినియోగించుకుంటున్నారు. కొద్దిసేపటిక్రితం కాంగ్రెస్ అగ్రనాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు వేశారు. నిర్మాణ్ భవన్‌లోని పోలింగ్ కేంద్రంలో రాహుల్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఇక, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. శాంతినికేతన్ కేంద్రంలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ ఓటు వేశారు.అలాగే, ఆప్ నేత మనీశ్ సిసోదియా తన సతీమణితో కలిసి ఓటు వేశారు. ఢిల్లీ బిజెని అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా.. మయూర్ విహార్‌లోని పోలింగ్




కేంద్రంలో తన సతీమణితో కలిసి ఓటు వేశారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది.

## మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే

### -ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించిన ప్రధాని నరేంద్ర మోడీ

**ప్రయాగ్ రాజ్ ఫిబ్రవరి 05** : ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మోడీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థనలు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మందిఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక' అని మోడీ అన్నారు.ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊపుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర



స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోడీ నదిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు. ఆయన త్రివేణి సంగమం వద్ద ఒక చీర కూడా సమర్పించారు. ఒక అర్చకుని మార్గదర్శకంలో ప్రధాని మోడీ ఆ ప్రక్రియలు నిర్వర్తించారు. కాగా, ప్రధాని పర్యటన కోసం భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు, ఉత్తర ప్రదేశ్ మిల్కీపూర్‌లో ఉప ఎన్నిక జరుగుతున్న రోజు ఆయన పర్యటన చోటు చేసుకున్నది.

# ముస్లిం ఆధ్యాత్మిక నాయకుడు ఆగా ఖాన్ మృతి



హార్వర్డ్ అండర్ గ్రాడ్యుయేట్ గా 20 సంవత్సరాల వయసులో ప్రపంచంలోని లక్షలాది మంది ఇస్మాయిలీ ముస్లింలకు ఆధ్యాత్మిక నాయకుడిగా మారిన ఆగా ఖాన్(88) మృతి చెందారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఇళ్ళు, ఆసుపత్రులు, పాఠశాలలను నిర్మించడానికి బిలియన్ల డాలర్ల కుమ్మరించారు. ఆయన మృతిని ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ మరియు ఇస్మాయిలీ మత సంఘం ప్రకటించాయి. ఆయన వారసుడిని ఆయన వీలునామాలో నియమించారు. ఇది లిస్బన్‌లో అతని కుటుంబం, మత పెద్దల సమక్షంలో పేరును బహిరంగంగా ప్రకటించే ముందు చదవబడుతుంది. ఎప్పుడన్నది ప్రకటించలేదు. ఇస్మాయిలీ కమ్యూనిటీ వెబ్‌సైట్ ప్రకారం, వారసుడిని అతని మగ సంతానం లేదా ఇతర బంధువుల నుండి ఎంపిక చేస్తారు.

# డీప్‌సీక్ పై నిషేధం విధించిన ఆస్ట్రేలియా




డీప్‌సీక్ పై ఆస్ట్రేలియా ప్రభుత్వం నిషేధం విధించింది. చైనాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ భద్రతా ప్రమాదాలను కలిగిస్తుందనే ఆందోళనల కారణంగా ఆస్ట్రేలియా అన్ని ప్రభుత్వ పరికరాల నుండి డీప్‌సీక్‌ను నిషేధించిందని ప్రభుత్వం మంగళవారం తెలిపింది. “డీప్‌సీక్ ఉత్పత్తులు, అప్లికేషన్లు మరియు వెబ్ సేవలను ఉపయోగించడాన్ని లేదా ఇన్‌స్టాల్ చేయడాన్ని నిరోధించాలని, అన్ని ఆస్ట్రేలియన్ ప్రభుత్వ వ్యవస్థలు,పరికరాల నుండి డీప్‌సీక్ ఉత్పత్తులు, అప్లికేషన్లు మరియు వెబ్ సేవల యొక్క అన్ని సందర్భాలను తొలగించాలని” హోం వ్యవహారాల శాఖ కార్యదర్శి అన్ని ప్రభుత్వ సంస్థలకు ఆదేశం జారీ చేశారు. ఆస్ట్రేలియా జాతీయ భద్రత మరియు జాతీయ ప్రయోజనాలను కాపాడటానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు హోం వ్యవహారాల మంత్రి టోనీ బర్క్ మంగళవారం సాయంత్రం నివేదించారు. ఈ నిషేధం ప్రైవేట్ పౌరుల పరికరాలకు వర్తించదు.

# భారతీయులను గెంటేస్తున్న ట్రంప్




అధ్యక్షుడు ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అమెరికాలో తగిన పత్రాలు లేకుండా నివసించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, ఆగమేఘాల మీద వారిని స్వదేశాలకు పంపుతున్నారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద స్థాయిలో ఈ బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. ముందుగా మైగ్రెంట్లను సైనిక స్థావరాలకు తరలించి, అక్కడ నుండి వారిని మిలటరీ విమానాల్లో వారి దేశాలకు తరలిస్తున్నారు. ఇప్పటివరకు గ్వాటెమాలా, పెరూ, హొండూరస్‌లకు మైగ్రెంట్లను తీసుకుని మిలటరీ విమానాలు వెళ్లాయి. తాజాగా మంగళవారం కొంతమంది భారతీయులను తీసుకుని అమెరికా మిలటరీ విమానం బయలుదేరిందని సంబంధిత అధికారులు తెలిపారు. వీరిలో వీసా గడువు తీరినా కూడా అక్కడే వున్నవారు, లేదా సరైన పత్రాలు లేకుండా వెళ్లినవారు వున్నారని భావిస్తున్నారు. ఆ విమానంలో 205మంది భారతీయులు వున్నట్లు తెలుస్తోంది. సి-17 యుఎస్ మిలటరీ విమానంలో వీరిని తరలిస్తున్నారని, 24గంటల్లో భారత్‌కు చేరుకుంటారని పేరు చెప్పడానికి ఇష్టపడని అధికారి ఒకరు తెలిపారు. భారత్ దీనిపై స్పందించిన తీరు ఆశ్చర్యకరం. అమెరికాలోనే కాదు, ప్రపంచ దేశాల్లో ఎక్కడైనా సరే కాల పరిమితి కన్నా ఎక్కువ కాలం వుంటున్న వారిని వెనక్కి రప్పించడానికి తాము సిద్ధంగానే వున్నామని తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని పేర్కొంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 12 నుండి 14వరకు అమెరికాలో పర్యటించను న్నారు. అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మోడీ జరపనున్న తొలి పర్యటన ఇదే. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ ఆధ్వర్యాన పారిస్‌లో ఈ నెల 10, 11 తేదీల్లో జరగబోయే ఎఐ కార్యాచరణ సదస్సుకు మోడీ తొలుత హాజరవుతారు. ఆ తర్వాత అక్కడ నుండి ఆయన వాషింగ్టన్‌కు వెళతారు. మూడు రోజుల పర్యటన ముగిసిన తర్వాత ఆయన ఢిల్లీ వస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# స్వీడన్ స్కూల్లో కాల్పులు

సెంట్రల్ స్వీడన్‌లోని ఒరెబ్రొ నగరంలో మంగళవారం ఒక స్కూల్లో జరిగిన కాల్పుల్లో ఐదుగురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. సంఘటనా స్థలంలో అంబులెన్సులు, అత్యవసర వాహనాలు అనేకం కనిపిస్తున్నాయి. ఎంతమంది గాయపడ్డారో కచ్చితంగా తెలియడం లేదని, పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతానికి వున్న సమాచారం ప్రకారం ఐదుగురు గాయపడ్డారని తెలిసిందన్నారు. ‘హత్యకు ప్రయత్నించడం, లూటీలు, అల్లర్లు, గృహ దహనాలు, ఆయుధ నేరాల’ కింద ఈ నేరాన్ని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఆ సమీప ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యార్థులను బయటకు పంపకుండా లోపల వుంచి తాళాలు వేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు వచ్చిన వార్తలు చూసినట్లైతే చాలా సీరియస్‌గా కనిపిస్తోందని న్యాయశాఖ మంత్రి గున్నార్ స్టార్మర్ చెప్పారు. ఆటోమేటిక్ తుపాకీ కాల్పులుగా తాము భావిస్తున్నామని పలు మీడియా, సాక్షుల కథనాలు పేర్కొన్నాయి.

# బొగ్గు, చమురు వాహనాలు సహా

# పలు ఉత్పత్తులపై 10శాతం సుంకాలు



**బీజింగ్ :** అమెరికా విధించిన టారిఫ్‌లపై చైనా ప్రభుత్వం దీటుగా స్పందించింది. అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్‌ఎన్‌జి ఉత్పత్తులపై 15శాతం, ముడి చమురు, ఇతర ఉత్పత్తులపై పది శాతం అదనపు సుంకాలను విధిస్తున్నట్లు చైనా ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 10 నుండి ఈ టారిఫ్‌లు అమల్లోకి రానున్నాయి. అంతర్జాతీయ చట్టం మౌలిక సూత్రాలు, టారిఫ్ లా వంటి చైనా చట్టాలు, ఇతర నిబంధనలకు అనుగుణంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు కస్టమ్స్ టారిఫ్ కమిషన్ మంగళవారం ప్రకటించింది. కెనడా, మెక్సికో, చైనా దేశాల ఉత్పత్తులపై ఈ నెల 1న అదనపు దిగుమతి సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. వ్యవసాయ పనిముట్లు, ఆటోమొబైల్స్ పికప్ ట్రక్కులు వంటి వాటిపై కూడా 10శాతం అదనపు టారిఫ్‌లు అమలు కానున్నాయని కమిషన్ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఏ ఏ ఉత్పత్తులకు ఎంతెంత అదనపు సుంకాలనేవి అనుబంధ పత్రాల్లో వెల్లడించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ప్రస్తుత బాండెడ్ విధానాలు, పన్ను తగ్గింపు, మినహాయింపు విధానాలేవీ మారబోవని, తాజా టారిఫ్‌లకు ఎలాంటి మినహాయింపులు,, తగ్గింపు వుండబోదని కమిషన్ ప్రకటన పేర్కొంది. చైనా నుండి దిగుమతయ్యే ఉత్పత్తులపై అదనంగా 10శాతం సుంకాలు విధిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వివాదాల పరిష్కార యంత్రాంగంలో చైనా ఫిర్యాదు నమోదు చేసింది. ఈ మేరకు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. చైనా చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించుకోవడం కోసమే ఈ చర్య తీసుకున్నట్లు వాణిజ్య శాఖ ప్రతినిధి మీడియాకు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా అధిక టారిఫ్‌లను విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని విమర్శించింది. ఈ చర్య అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా చైనా, అమెరికాల మధ్య నెలకొన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తుందని తెలిపింది. చైనా దిగుమతులపై ట్రంప్ విధించిన 10శాతం సుంకాలు మంగళవారం నుండి అమల్లోకి వచ్చాయి.

# కేరళకు వ్యతిరేకంగా కేంద్ర మంత్రుల వ్యాఖ్యలు



కేరళను నిరంతరం ఎగతాళి చేస్తున్న కేంద్ర సహాయ మంత్రులు సురేష్ గోపి, జార్జ్ కురియన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రానికి చెందిన వామపక్ష ఎంపీలు పార్లమెంటు ముందు నిరసన తెలిపారు. సురేష్ గోపి, జార్జ్ కురియన్ రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని ఎంపీలు డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయడానికి ఇష్టపడకపోతే, ఆయనను మంత్రిత్వ శాఖ నుండి తొలగించాలి. సీపీఐ-ఎం లోక్‌సభ నాయకుడు కె. రాధాకృష్ణన్, రాజ్యసభ ఉప నాయకుడు జాన్ బ్రిట్టాస్ నిరసనకు నాయకత్వం వహించారు. గిరిజన సంక్షేమ శాఖను అగ్రవర్ణాలకు ఇవ్వాలన్న సురేష్ గోపి వ్యాఖ్యను కూడా వామపక్ష ఎంపీలు నిరసించారు. కేరళ తరపున మాట్లాడాల్సిన కేంద్ర మంత్రులు నిరంతరం కేరళను తక్కువ చేసి మాట్లాడుతున్నారని కె.రాధాకృష్ణన్ అన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలహీనపరిచే ప్రణాళికాబద్ధమైన చర్యలో కేరళకు చెందిన కేంద్ర మంత్రులు కుట్ర పన్నుతున్నారు. సురేష్ గోపి వ్యాఖ్య రాజ్యాంగ విరుద్ధమని రాజీనామా చేయాలని రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు.

# అయోధ్య ‘హత్యచార’ బాధిత

# కుటుంబానికి వామపక్షాల పరామర్శ



**లక్నో :** అయోధ్య జిల్లాలో అత్యాచారానికి, తరువాత హత్యకు గురైన దళిత మహిళ కుటుంబ సభ్యులను వామపక్ష పార్టీల ప్రతినిధి బృందం సోమవారం పరామర్శించింది. కుటుంబ సభ్యులతో మాట్లాడి సంతాపం వ్యక్తం చేసింది. న్యాయం కోసం జరుపుతున్న పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటించింది. నిందితులను కఠినంగా శిక్షించాలని, నిర్లక్ష్యం వహించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బాధిత కుటుంబానికి కనీసం రూ. 50 లక్షల ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేసింది. ఈ బృందంలో ఎంసిపి జిల్లా మంత్రి అశోక్ యాదవ్, బికెపి జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్ తివారీ, బికెపి జిల్లా ఇన్‌ఛార్జ్ అతిక్ అహ్మద్, కిసాన్ సభ జిల్లా అధ్యక్షులు రామ్ యాదవ్, సంయుక్త కార్యదర్శి వినోద్ సింగ్ ఉన్నారు. అయోధ్య జిల్లాలోని షహ్నోవా గ్రామంలో ఇటీవల ఒక దళిత మహిళపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేశారు.

# ఏడాదిలో 17,654 కంపెనీలు మూత



**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17,654 కంపెనీలు మూతపడ్డాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రాజ్యసభలో మంగళవారం వైసిపి ఎంపి పరిమల్ నత్వానీ అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి 26 వరకు 17,654 కంపెనీలు మూసివేయబడ్డాయని తెలిపారు. 2023-24లో 22,044, 2022-23లో 84,801 కంపెనీలను మూసివేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ అమలు చేసే కంపెనీల చట్టం కింద దేశంలో కంపెనీలు రిజిస్ట్రేషన్ జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జనవరి 26 వరకు 1,38,027 కంపెనీలు నమోదు చేయగా, అయితే ఈ సంఖ్య 2023-24లో 1,85,318, 2022-23లో 1,59,302లో కంటే తక్కువగా ఉంది. ప్రతి పంటకూ, ప్రతి ఎకరాకూ బీమా వర్తింపజేయాలని టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. మంగళవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో రైతుల పంట బీమాను త్వరితగతిన అందజేయడానికి బీమా కంపెనీల సంఖ్యను పెంచాలని, బీమా పరిధిలోకి మరిన్ని పంటలను చేర్చాలని ఆయన కోరారు. ‘ప్రపంచానికే భారతదేశం ఆహార భాండాగారం కావాలని బడ్జెట్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రైతులు పండిస్తున్న సుమారు 200 పంటలకు గానూ, 60 పంటలకే బీమాను వర్తింపజేస్తున్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా పబ్లిక్ రంగంలో 5, ప్రైవేట్ రంగంలో 15 మాత్రమే ఉన్నాయి. బీమా కంపెనీల సంఖ్యను పెంచడమే కాకుండా అత్యధిక పంటలకు బీమాను వర్తింపజేయాలి’ అని కోరారు. అందుకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ సమాధానమిస్తూ.. ‘ఫసల్ బీమా యోజనలో టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం. రిమోట్ సెన్సింగ్ డేటాతో పంట నష్టాన్ని అంచనా వేస్తున్నాం. తద్వారా బీమా కంపెనీలు బీమా చెల్లింపులు చేయడం సులభతరం చేశాం. మరిన్ని పంటలను ఫసల్ బీమా పరిధిలోకి తెస్తున్నాం. బీమా కంపెనీలు కూడా 20కు చేరాయి. ఇంకా పెరుగుతాయి. ఫసల్ బీమా యోజనను మరింత మెరుగుపరిచే విషయంలో కేంద్రం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది’ అని అన్నారు.

# ఫుడ్ డెలివరీ బాయ్‌పై హోటల్ సిబ్బంది దాడి

అతను జీవనోపాధి కోసం ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేసేవాడు. అతను ప్రతిరోజూ హోటళ్ల నుండి ఫుడ్ ఆర్డర్స్ స్వీకరించి ఇంటింటికీ వెళ్లి డెలివరీ చేసేవాడు. కానీ, అదేవృత్తి అతని పాలిట శాపంగా మారింది. ఫుడ్ ఆర్డర్ లేట్ చేసినందుకు హోటల్ సిబ్బందిని ప్రశ్నించిన పాపానికి అతను వారి చేతిలో దెబ్బలు తినాల్సి వచ్చింది. ఆర్డర్ ఆలస్యం అవుతుందని చెప్పిన కారణంగా హోటల్‌కు చెందిన కొంతమంది యువకులు అతనిపై దాడి చేశారు. ఏం జరిగింది..? ఎక్కడ జరిగింది..? బెంగళూరు శివార్లలోని టి. దాసరహళ్లిలోని హీరఘట్ట రోడ్డులోని ఒక హోటల్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. గత ఆదివారం ఫిబ్రవరి 2 రాత్రి స్విగ్గీకి ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న చిక్కసంద్ర నివాసి నవీన్ అనే యువకుడిపై హోటల్ సిబ్బంది దారుణంగా దాడి చేశారు. దాసరహళ్లిలోని గబ్రూ హోటల్ నుండి ఫ్రెండ్స్ క్లబ్‌లో ఫుడ్ ఆర్డర్ ఎందుకు ఆలస్యంగా డెలివరీ అవుతోందని కన్నడలో అడిగిన నవీన్‌తో హోటల్ సిబ్బంది వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే వారి మధ్య మాట మాట పెరిగింది. హోటల్ సిబ్బంది హఠాత్తుగా నవీన్‌పై దాడి చేశారు. ఈ వీడియోకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాడి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో స్థానిక కన్నడ అనుకూల సంస్థ కార్యకర్తలు దాడిని ఖండించారు. హోటల్‌ను మూసివేసి, నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. హోటల్ సిబ్బంది ఫుడ్ ఆర్డర్ విషయంలో ఆలస్యం చేసి, కన్నడ మాట్లాడినందుకు వారిపై దారుణంగా దాడి చేయడాన్ని ఖండించారు కన్నడ మాతృభాష ప్రేమికులు. ఈ సంఘటన సోలదేవనహళ్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కన్నడిగులకు క్షమాపణలు చెప్పాలని కన్నడ అనుకూల సంస్థల కార్యకర్తలు డిమాండ్ చేశారు.

# గురువుల పాత్ర వెలకట్టలేనిది

## - మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి

**మెట్ పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 05 :** సమాజంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.మెట్ పల్లి పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీఐ నిరంజన్ రెడ్డిని బుధవారం సన్మానించారు.ఇటీవల ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు.అనంతరం సీఐ మాట్లాడుతూ తాను ఈ ఉన్నత మైన స్థాయిలో ఉన్నానంటే,ప్రతిష్టాత్మకమైన అవార్డుకు అందుకుంటున్నానంటే దానికి ఎంతో మంది మీ లాంటి గురువులే కారణమన్నారు.ఈ సన్మాన కార్యక్రమం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.



# చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలి

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 05 :** జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆఫీసులో బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా నాయకులు మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించాలని కేంద్రంలో బిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని దాని ద్వారా బిసి లందరికీ రుణాలను అందించాలని దేశంలో కూడా జనగణనలో కులగణన కూడా చేపట్టాలి. అంతరించిపోతున్న కులవృత్తులవారిని ఆదుకోవాలి. బిసి లకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించాలని బిసి లను అన్ని రంగాల్లో ఆర్థికంగా ఆదుకోవాలని బిసి లను ఆర్థికంగా సామాజికంగా అనగన తొక్కుతున్నారు. కేంద్రంలో రాష్ట్రంలో బిసి లకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానానికి చట్టబద్ధత కల్పించాలని చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. మన రిజర్వేషన్లు సాధించుకోవడానికి బిసి కులసంఘాలు ఏకమై పోరాటం చేయడానికి సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కూడా తాజాగా చేసిన బడ్జెట్ లో కేవలం రూ. 2500 కోట్లు మాత్రమే కేటాయించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర బిసి ల అభివృద్ధి కోసం కేంద్రం తక్కువగా బడ్జెట్ కేటాయించడం వివక్షరమని బిసి సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ కేటాయింపులు బిసి ల సంక్షేమానికి సరిపోవని, సామాజిక న్యాయానికి పెద్ద ద్రోహమని నేతలు ఆరోపించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతిరాజ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచకుంటే ఆమరణ నిరాహారదీక్షలు చేపడుతామని, ఎన్నికల



హామీలను నెరవేర్చకుండా బిసిల ఆత్మగౌరవంతో ఈ ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, మరియు మేరు సంఘం నాయకులు వెన్న మహేష్, రాపర్తి గణేష్, రాగిల్ల నారాయణ, గట్ల రమేష్, రమేష్, మాడిశెట్టి మల్లేశం, గట్ల రాధా కిషన్, జి. ధర్మయ్య, మాడిశెట్టి కిరణ్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) ఫిబ్రవరి 05 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పలువురు ఆహ్వానాలను అందజేశారు అనంతరం వారి ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం మెట్టు కానీ గూడ గ్రామంలో జాతర ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది చౌదరి గారి బుచ్చిరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు పర్ష పాండు యాదవ్ హర్ష, గోపాల్ యదవ్,నాగేష్, యాదవ్, యాదగిరి యాదవ్, బాలయ్య



యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్ ,ఈగ ఆంజనేయులు,భూపాల్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు

# కొండపర్తి గ్రామ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 05 :** గవర్నర్ దత్తత తీసుకున్న గిరిజన గ్రామమైన కొండపర్తి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ప్రైవేట్ సెక్రటరీ పవన్ సింగ్ లతో కలిసి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామంను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం, మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్, స్కూల్ అంగన్వాడి భవనాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ , వాటర్ సప్లై తదితర అభివృద్ధి పనులను పరిశిలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామములో 79 బిపిఎల్ గృహాలు ఉన్నాయని, 370 మంది జనాభా జీవనోపాధి మెరుగుపర్చుటకు వ్యవసాయం చేసుకొనుటకు 10 ఎకరాల వ్యవసాయ భూమిలో ఒక బోర్ వేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు నిర్మల్ జిల్లా కలెక్టర్ సూచనలు

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 05 :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు బుధవారం కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు నిర్మల్, ఖానాపూర్ భైంసా. నర్సాపూర్ (జి).సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు నిర్మల్ జిల్లా ఖానాపూర్, భైంసా , నర్సాపూర్ (జి ) హాస్పిటల్ లో ఇప్పటివరకు జరిగిన సిజరియన్, సాధారణ ప్రసవాలు వివరాలను అడిగి తెలుసుకున్న ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితంగా ప్రసవాలు



జరుగుతాయని నిర్మల్ జిల్లా కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు

# ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్టియుటీఎస్ సంఘం చేయూత

**గొల్లపల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 05 :** పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ క్రియాశీల సభ్యులు లొత్తునూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఉప్పరి గంగయ్య (స్కూల్ అసిస్టెంట్ భౌతికశాస్త్రం) జనవరి 31న అనారోగ్యంతో మరణించగా, పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ బాధ్యతగా వారి కుటుంబానికి బుధవారం లక్ష రూపాయల చెక్కును అందచేసిన పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, చీటి భూపతి రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నరేందర్.



గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి దేవేందర్, జగిత్యాల రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి విజయ్ రావు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణపై కుత్బుల్లాపూర్ డీటీకి ఫిర్యాదు

## - తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) ఫిబ్రవరి 05 :** కుత్బుల్లాపూర్ మండలంలోని గాజుల రామారం డివిజన్లో సర్వే నంబర్లు 329/1, 307, 335 ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ డీటీకి కంప్లయింట్ కాపీ ఇవ్వబడింది. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, చందు మరియు ముకేష్ తదితరులు పాల్గొన్నారు.సర్వే నంబర్ 329/1 (చింతాల్ చెరువు పక్కన) %-% ప్రభుత్వ భూమిలో అక్రమంగా 45 చిన్న నిర్మాణాలు చేసి విక్రయాలు చేస్తున్నారు.సర్వే నంబర్ 307 (ఇంకాయ్స్ సెంటర్ పక్కన) %-% 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, మట్టితో నింపి కొత్త నిర్మాణాలు చేపడుతున్నారు.సర్వే నంబర్ 335 (మద్దెల చెరువు ప్రాంతం) %-% చెరువు ఎఫ్.టీ.ఎల్. %ః% బఫర్ జోన్ భూమిని అక్రమంగా పూడ్చి, కొత్త నిర్మాణాలకు సిద్ధం చేస్తున్నారు.




అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు, మీటర్లు మంజూరు చేయడం ఏవిధంగా జరుగుతోందని ప్రశ్నించారు ఈ ఫిర్యాదుపై అధికారులు తక్షణమే స్పందించి, ప్రభుత్వ భూములను రక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి చేశారు ఆకుల సతీష్ %ః% టీం.

# మహిళ కార్మికురాలికి న్యాయం చేసిన

## - బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు ) ఫిబ్రవరి 05 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో మహిళ కార్మికురాలు గత కొన్ని సంవత్సరాల నుండి పని చేయడం జరుగుతుంది... శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో పాత మేనేజ్ మెంట్ వెళ్లిపోవడంతో కొత్త మేనేజ్ మెంట్ రావడంతో కంపెనీలో పని చేస్తున్న మహిళా కార్మికురాలకు రావాల్సిన గత 2023, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం రావాల్సి ఉండగా ఏదో రకంగా మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ మహిళ కార్మికురాలను బయటకు పంపించేవారు.. మహిళ కార్మికరాలకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి మహిళ కార్మికురాలికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, 'శ్రీ జీవన్ పాలిమర్



కంపెనీ దగ్గరికి వెళ్లి మేనేజ్ మెంట్ తో మాట్లాడి మహిళ కార్మికురాలికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మహిళ కార్మికురాలకి గత 2023, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం ఇప్పించడం జరిగింది... మహిళ కార్మికురాలు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# స్వాభిమాన్ ఒడియా ఉమెన్స్ వరల్డ్ శిల్పారామం సంయుక్త నిర్వహణ

**శేర్లింగంపల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 05 :** ఫిబ్రవరి 7 ,8 ,9 తేదీలో శిల్పారామం మాదాపూర్ ఆవరణలో మూడు రోజుల ఒడియా ఫుడ్ %ః% క్రాఫ్ట్ మేళ ను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ ఒడియా ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ కార్యక్రమం ఒడిశాలోని అత్యుత్తమ వంటకాలు, సాంప్రదాయ చేతిపనులు మంత్రముగ్ధులను చేసే సాంస్కృతిక ప్రదర్శనలను అందజేస్తుంది, ప్రతి ఒకరికి ఈ మూడు రోజుల ఉత్సవం అందరికీ ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తుంది అని సంస్థ అధ్యక్షురాలు సస్మితా మిశ్ర తెలిపారు . ఒడిశాలోని ప్రసిద్ధ సంబల్పురి, బొమ్కై కోట్ప్యాడ్ అల్లికలతో పాటు క్లిష్టమైన పట్టాచిత్ర పెయింటింగ్లు, ధోక్రా మెటల్వర్క్ మాస్టర్ కళాకారులచే ప్రదర్శించబడిన అప్లిక్ వర్క్లను ప్రదర్శిస్తున్నారు. సాంస్కృతిక మహోత్సవం లో ఒడిస్సా యొక్క కళాత్మక వారసత్వానికి ప్రాణం పోసే ఒడిస్సీ నృత్యం, జానపద, గిరిజన నృత్య ప్రదర్శనలు మనోహరమైన ఒడియా సంగీతం మొదలైనవి ప్రదర్శింపబడుతాయి. ఈ గొప్ప సాంస్కృతిక వేడుకలో భాగం కావాలని స్వాభిమాన్ ఒడియా ఉమెన్స్ వరల్డ్ ప్రతినిధులు కోరారు.

# సీనియర్ నటి పుష్పలత కన్నుమూత



టాలీవుడ్ సీనియర్ నటి పుష్పలత (87) చెన్నైలో కన్నుమూశారు. టీ.నగర్ లోని తిరుమల పిళ్లై రోడ్డులో నివాసం ఉంటున్న ఆమె వృద్ధాప్యం కారణంగా మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలలో దాదాపు 100కు పైగా చిత్రాల్లో నటించారు పుష్పలత. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ నటుడు ఏవీఎం రాజన్ సతీమణి.. ఒకప్పటి నటి పుష్పలత కన్నుమూశారు. ప్రస్తుతం ఆమె వయసు 87 సంవత్సరాలు. చెన్నైలోని టీ.నగర్, తిరుమల పిళ్లై రోడ్డులోని నివాసంలో ఉంటున్న ఆమె వృద్ధాప్యం కారణంగా శ్వాసపీల్చడంలో సమస్యలు తలెత్తడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు కుటుంబసభ్యులు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. 1958లో విడుదలైన సెంగోట్టై సింగం అనే సినిమా ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు పుష్పలత. ఆ తర్వాత 1961లో కొంగునాట్టు తంగం అనే సినిమాలో కథానాయికగా కనిపించారు. నానుమ్ ఒరు పెణ్ అనే సినిమాలో నటుడు ఏవీఎం రాజన్ కు జోడిగా నటించారు. అదే సమయంలో వీరిద్దరు స్నేహితులుగా మారారు. ఆ తర్వాత ఆయననే ప్రేమించి పెళ్లి చేసుకున్నారు పుష్పలత. వీరికి ఇద్దరు సంతానం. తెలుగులో అనేక చిత్రాల్లో నటించారు పుష్పలత. పెద్దకొడుకు, మేము మనుషులమే, అన్నదమ్ముల అనుబంధం, యుగపురుషుడు, రాజపుత్ర రహస్యం, శ్రీరామ పట్టాభిషేకం, కొండవీటి సింహం వంటి చిత్రాల్లో నటించారు. ఏవీఎం సంస్థ నిర్మించిన రాము సినిమాలో ఎన్టీఆర్ సరసన నటించారు పుష్పలత. తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, హిందీ భాషలలోనూ నటించారు పుష్పలత.

# స్టార్ హీరోయిన్ పవిత్ర స్నానం



ప్రపంచంలో అతి పెద్ద ఆధ్యాత్మిక వేడుకగా గుర్తింపు పొందిన ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా అప్రతిహతంగా కొనసాగుతోంది. దేశ విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు, సెలబ్రిటీలు ఈ వేడుక కోసం తరలిస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి పునీతులవుతున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. సామాన్యులతో పాటు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు ఇక్కడకు వస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ముఖ్యంగా సినీ పరిశ్రమకు చెందిన నటీ నటులు పెద్ద ఎత్తున కుంభ మేళాను దర్శించుకుంటున్నారు. అనంతరం అక్కడి అనుభవాలను సోషల్ మీడియ వేదికగా అందరితో పంచుకుంటున్నారు. తాజాగా టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ సంయుక్త మేనన్ మహా కుంభమేళాను దర్శించుకుంది. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేసింది. అనంతరం ఇందుకు సంబంధించి ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. 'జీవితంలో విశాలతను మనం కళ్లారా చూసినప్పుడు దానికి మించింది మరోకటి లేదు అనిపిస్తుంది. అనంతమైన స్ఫూర్తి కోసం నా సంస్కృతిని నేను ఎంతో ఆదరిస్తాను. మహా కుంభ మేళాలో భాగంగా గంగా నదిలో పవిత్రమైన స్నానం చేస్తున్నప్పుడు నా మనసు మరింత తేలికపడింది' అని తన ఫొటోలకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన సంయుక్త మేనన్ పవన్ కల్యాణ్ నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు వారికి పరిచయమైంది.

# వణుకుపుట్టించే హారర్ వెబ్ సిరీస్



సాధారణంగా హారర్ సినిమాలు ఆద్యంతం వణుకుపుట్టిస్తాయి. అయినప్పటికీ మిస్టరీ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీస్ చూసేందుకు జనాలు ఆసక్తి చూపిస్తుంటారు. ఒకప్పుడు హాలీవుడ్ హారర్ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఉండేది. కానీ ఇప్పుడు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలోనూ హారర్ జానర్ సినిమాలను రూపొందిస్తున్నారు. ఒక గ్రామంలో ఒకే తరహా హత్యలు జరగడం.. వాటి వెనుక అదృశ్య శక్తి ఉందని ఆ గ్రామస్తులు నమ్మడం.. చివరకు వరుస హత్యల వెనక ఓ వ్యక్తి ఉంటాడు. ఇలాంటి కథలు ఇప్పటికే ఇండస్ట్రీలో చాలా వచ్చాయి. కానీ ప్రతి సినిమా, వెబ్ సిరీస్ విభిన్నమైన కంటెంట్.. ఊహించని ట్విస్టులతో ఆద్యంతం ఆసక్తి కలిగిస్తుంటుంది. మరికొన్ని సినిమాలు వణుకుపుట్టించే సీన్స్ తో భయపెడుతుంటాయి. అలాంటివాటిలో ఈ సినిమా ఒకటి. తమిళంలో ఈ చిత్రాన్ని ఎక్కువ మంది చూశారట. ఇంతకీ ఆ వెబ్ సిరీస్ పేరెంటో తెలుసా.. ? ఇన్?స్పెక్టర్ రిషి. టాలీవుడ్ హీరో నవీన్ చంద్ర ప్రధాన పాత్రలో నటించిన హారర్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ ఇది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఈ సినిమాను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందులో సునయన, కన్నా రవి, మాలిని జీవరత్నం, కుమారవేల్, మిషా ఘోషాల్ కీలకపాత్రలు పోషించారు. గతేడాది అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో విడుదలైన ఈ సిరీస్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా తమిళంలో మాత్రం అత్యధికంగా చూసిన వెబ్ సిరీస్ ఇదే. ఐఎండీబీలో 7.2 రేటింగ్ సాధించిన ఈ హారర్ వెబ్ సిరీస్.. అటు తెలుగులోనూ స్ట్రీమింగ్అవుతుంది. నిజానికి ఇది క్రైమ్ థ్రిల్లర్ స్టోరీ. కానీ ఈ వెబ్ సిరీస్ కు హారర్ సైతం జత చేశారు. ప్రతి క్షణం ఈ సిరీస్ గ్రిప్పింగ్ గా ఉంటూ ఆసక్తిని కలిగిస్తుంది. జానర్లు ఎక్కువగా ఉన్నా.. ఆద్యంతం ఆసక్తిని కలిగిస్తుంది. ఈ చిత్రాన్ని డైరెక్టర్ నందిని ఎస్జే తెరకెక్కించారు.

# హీరోయిన్ త్రిష సంచలన కామెంట్స్



టాలీవుడ్ హీరోయిన్ త్రిష ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో దూసుకుపోతుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. 41 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లను సైతం టెన్షన్ పెట్టిస్తోంది త్రిష. తాజాగా ఓ స్టార్ హీరో గురించి ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి. తెలుగు హీరోయిన్ త్రిష ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతుంది ఈ అమ్మడు. తెలుగు, తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ సెపరేట్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. కొన్నాళ్లపాటు ఇండస్ట్రీలో సైలెంట్ అయిన త్రిష.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో దూసుకుపోతుంది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది ఈ అమ్మడు. తెలుగు, తమిళంలో వరుస సినిమాల్లో నటిస్తుంది. ఇప్పుడు త్రిష నటించిన రెండు చిత్రాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు తెలుగులోనూ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభర చిత్రంలో నటిస్తుంది. ఇదిలా ఉంటే.. కొన్నిరోజులుగా త్రిష పేరు వార్తలలో మారుమోగుతున్న సంగతి తెలిసిందే. రెండు దశాబ్దాల సినీప్రయాణంలో సినిమాల కంటే ఎక్కువగా వ్యక్తిగత విషయాలతోనే వార్తలలో నిలుస్తుంటుంది త్రిష. స్టార్ హీరోలతో ఆమె ప్రేమాయణం అంటూ ఎన్నోసార్లు రూమర్స్ వినిపించాయి. ఇక కొద్ది రోజులుగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతితో ఆమె పేరు వినిపిస్తుంది. వీరిద్దరూ డేటింగ్ అని.. తర్వరలోనే త్రిష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారని టాక్ నడిచింది. సినిమాలను వదిలేసి పూర్తిగా రాజకీయాల్లో చేరిపోతున్నారంటూ వస్తున్న ప్రచారాన్ని ఆమె తల్లి ఖండించారు.

# నెట్టింటిని హీటెక్కిస్తోన్న హీరోయిన్



ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా హీరోయిన్. హిందీలో వరుస సినిమాలతో స్టార్ డమ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. తెలుగులో ఫస్ట్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో టాలీవుడ్ లో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. తాజాగా క్రేజీ ఫోటోలతో నెట్టింటిని హీటెక్కిస్తోంది. ప్రస్తుతం పాన్ ఇండియా హీరోయిన్లలో ఆమె ఒకరు. నటిగా తొలి చిత్రంతోనే సూపర్ హిట్ అందుకుంది. విభిన్నమైన కథలు.. వైవిధ్యమైన పాత్రలతో బాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. హిందీ, తెలుగులో వరుస సినిమాలతో బిజీగా ఉంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోను చూశారు కదా.. ఇంతకీ ఆమె ఎవరంటే.. ఆ బ్యూటీ మరెవరో కాదు.. హీరోయిన్ జాన్వీ కపూర్. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ పరం సుందరి అనే రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తుంది. ఇందులో బీటౌన్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటిస్తున్నాడు. కొన్ని రోజులుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఈ క్రమంలోనే తాజాగా జాన్వీ షేర్ చేసిన ఫోటో చూసి నెటిజన్స్ షాకవుతున్నారు. అందులో జాన్వీ ఎర్రగా కందిపోయి.. బొబ్బలొచ్చినట్లుగా కనిపిస్తుంది. ఇన్ స్టాలో జాన్వీ షేర్ చేసిన మిర్రర్ సెల్ఫీ ఈ సంగతిని బయటపెట్టింది. అందులో జాన్వీ సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తుంది.. బర్న్ట్ అంటూ క్యాప్షన్ రాసింది. దీంతో జాన్వీ ఫోటోస్ పై నెటిజన్స్ విభిన్నంగా రియాక్ట్ అవుతున్నారు.

# మస్తాన్ సాయి రిమాండ్ రిపోర్టు నిజాలు..!



మస్తాన్ సాయి.. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు రేపుతోన్న పేరు. రాజ్ తరుణ్– లావణ్యల వ్యవహారంతో వెలుగులోకి వచ్చిన అతనిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీసుల విచారణలో మస్తాన్ సాయి గురించి ఎవరూ ఊహించని, నమ్మలేని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మస్తాన్‌సాయి.. సైకో అంటే ఎలా ఉంటాడో.. మనిషనేవాడు ఎలా ఉండకూడదో చెప్పడానికి బెస్ట్ ఎగ్జాంపుల్..! ఇప్పుడీ సైతాన్ రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు వెలుగు చూశాయి. తన గుట్టు బయటపడుతుందని అనుమానం వస్తే కాళ్లబేరానికి వచ్చి సూసైడ్ చేసుకుంటానని బెదిరిస్తాడు.. తెరవెనుక తనకు అడ్డొచ్చిన వాళ్లను చంపేందుకూ స్కెచ్చులు వేస్తాడు.. ఇలా ఎన్నో నమ్మలేని నిజాలు రిమాండ్ రిపోర్ట్‌లో ఉన్నాయి. జనవరి 30న మస్తాన్‌సాయి లావణ్య ఇంటికి వెళ్లి గొడవ చెయ్యకపోతే.. వీడెంత కామపిశాచో, ఎన్ని వందల మంది అమ్మాయిల జీవితాలతో ఆడుకున్నాడో, ఎంతటి దారుణమైన వ్యక్తో బయటకు తెలిసేది కాదేమో! డ్రగ్స్ మత్తులో అక్కడ గొడవ చేయడం, లావణ్య కంప్లైంట్ చేయడంతో అరెస్టయ్యాడు. ఇప్పుడు మొత్తం వ్యవహారం బయటకు వచ్చేసింది. 2022లో తన ఇంట్లో నిర్వహించిన పార్టీలో లావణ్యకు డ్రగ్స్ ఇచ్చి ప్రైవేట్ వీడియోలు తీశాడు మస్తాన్‌సాయి.

# ఒక పథకం ప్రకారం 7న విడుదల



ఒక పథకం ప్రకారం' సినిమా టైటిల్‌కు రెస్పాన్స్ అయితే అద్భుతంగా ఉంది. ఈ సినిమాలో ఉండే ప్రతి పాత్రకు ఎవరి ప్లానింగ్ వారికి ఉంటుంది. అందుకే ఈ టైటిల్‌ను ఎంపిక చేశాం. దర్శకుడు వినోద్‌కుమార్ అన్నిటి మీద అవగాహన ఉన్న మంచి టెక్నీషియన్. ఆయన దర్శక నిర్మాతగా ఫాహద్ ఫాజిల్‌తో రెండు సినిమాలు నిర్మించారు. మా ఇద్దరికీ ఉన్న కామన్ ఫ్రెండ్ వినీత్. వీళ్లిద్దరూ కలిసి తెలుగులో చేద్దామనుకున్నప్పుడు నా పేరును అనుకున్నారు. సముద్రఖని గారితో పనిచేయటం హుందాగా అనిపించింది. ట్రైలర్‌ను అన్నయ్య పూరీ జగన్నాథ్ చూశారు. కొత్తగా ఉందన్నారు. ఈ సినిమాలో నా పాత్ర క్రిమినల్ లాయర్. క్రిమినలా? లేకపోతే క్రిమినల్ లాయరా? అన్నట్లుగా ఉంటుంది' అని కథానాయకుడు సాయిరామ్ శంకర్ అన్నారు. ఆయన నటించిన 'ఒక పథకం ప్రకారం' సినిమా ఈనెల ఏడో తేదీన విడుదల కానుంది. గార్లపాటి రమేష్, వినోద్‌కుమార్ విజయన్ నిర్మించారు. శృతిసోది, ఆషిమా నర్వాల్, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు.

# పుష్ప 2 యాక్షన్ సీక్వెన్స్‌కు ఫిదా

## అవుతోన్న ఇంటర్నేషనల్ ఫ్యాన్స్



పుష్ప 2' సినిమా సందడి ఇంకా తగ్గలేదు. ఈ సినిమాతో మరోసారి ప్రపంచ వ్యాప్తంగా అల్లు అర్జున్ పేరు మార్మోగిపోతోంది. థియేటర్లలో హిట్ అయిన 'పుష్ప 2' సినిమా ఇప్పుడు ఓటీటీలో కూడా ప్రకంపనలు సృష్టిస్తోంది. వివిధ దేశాల ప్రేక్షకులు ఈ సినిమాను చూసి తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు. 'పుష్ప 2' సినిమా గత ఏడాది డిసెంబర్ 5న విడుదలైంది. ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్లకు పైగా వసూలు చేసింది. తద్వారా దంగల్ తర్వాత అత్యధిక కలెక్షన్లు రాబట్టిన రెండో భారతీయ సినిమాగా రికార్డుల కెక్కింది. థియేటర్లలో రికార్డుల మోత మోగించిన 'పుష్ప 2' సినిమా ఇప్పుడు ఓటీటీలోనూ దుమ్ము దులుపుతోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. జనవరి 30 నుంచి పుష్ప 2 సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకొచ్చింది. ఓటీటీలోకి వచ్చిన తర్వాత భారతదేశంలోనే కాకుండా విదేశీ ప్రేక్షకులు కూడా ఈ సినిమాను ఆదరిస్తున్నారు. దీంతో 'పుష్ప 2' సినిమా నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ టాప్ 10 ట్రెండింగ్‌లో నిలిచింది. ప్రేక్షకులు థియేటర్లలో చూడని కొన్ని క్లిప్‌లతో 'పుష్ప 2' రీలోడెడ్ వెర్షన్ ఓటీటీలో విడుదలైంది. ఆ అదనపు 23 నిమిషాల సీన్లను చూసేందుకు ఇప్పుడు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఓటీటీలో పుష్ప 2 కు రికార్డు వ్యూస్ వస్తున్నాయి. వివిధ దేశాల ప్రేక్షకులు నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమాను చూస్తూ తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తున్నారు. పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్ నటనకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా ఈ చిత్రంలోని క్లైమాక్స్ ఫైట్ సీక్వెన్స్ అడియన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. అల్లు ?అర్జున్ గాల్లోకి ఎగిరే ఫైట్ సన్నివేశాలు ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# రోహిత్ శర్మ సంచలన నిర్ణయం




టీ20 ప్రపంచకప్ గెలిచిన వెంటనే పొట్టి ఫార్మాట్ కు గుడ్ బై చెప్పేశాడు కెప్టెన్ రోహిత్ శర్మ. టెస్టు, వన్డే జట్లకు నాయకత్వం వహించే సామర్థ్యం తనలో ఇంకా ఉందంటూ అప్పట్లో వెల్లడించాడు హిట్ మ్యాన్. అయితే గత కొన్ని రోజులుగా కెప్టెన్ గానే కాకుండా ఆటగాడిగా కూడా ఘోరంగా విఫలమవుతున్నాడు రోహిత్ శర్మ. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ పేలవమైన ఆటతీరుపై బీసీసీఐ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ను నడిపించే బాధ్యతలను రోహిత్ శర్మకు అప్పగించింది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత, రోహిత్ శర్మ తన భవిష్యత్తు ప్రణాళికలను బీసీసీఐకి చెప్పాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ ఇప్పుడు తన కెరీర్ చివరి దశలో ఉన్నాడు. రోహిత్ 2025 ఏప్రిల్ నాటికి 38 ఏళ్లు నిండుతాయి. ఈ క్రమంలోనే హిట్ మ్యాన్ రిటైర్మెంట్ గురించి తరచుగా పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కాస్త కఠినంగా వ్యవహరించి రోహిత్ నుంచి సరైన సమాధానం కోరింది. ఒక నివేదిక ప్రకారం, టీం ఇండియా సెలెక్టర్లు 2027 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక వేయాలనుకుంటున్నారు. ఈక్రమంలో రోహిత్ శర్మ వైఖరి కూడా స్పష్టంగా ఉండాలి. ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి పెద్ద టోర్నమెంట్ తర్వాత, టీం ఇండియాలో మార్పు దశ రావచ్చని భావిస్తున్నారు. రోహిత్ శర్మ భవిష్యత్తు కూడా ఛాంపియన్స్ ట్రోఫీపై నే ఆధారపడి ఉంటుంది. ఈ టోర్నమెంట్‌లో అతను అద్భుతంగా రాణించాలి. టోర్నమెంట్ ముగిసిన తర్వాత, రోహిత్ శర్మ తన భవిష్యత్తు ప్రణాళికను దీజజ×కి సమర్పించాల్సి ఉంటుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ రిటైర్ అవుతాడా లేదా ఆటను కొనసాగిస్తాడా? అన్నది పూర్తి క్లారిటీ రానుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తన భవిష్యత్తు ప్రణాళికలేంటో రోహిత్ నిర్ణయించుకోవాలని బీసీసీఐ సూచించింది. ఎందుకంటే రాబోయే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(ఔజ), 2027 ాణ× ప్రపంచ కప్ కోసం జట్టు యాజమాన్యం కొన్ని ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే రోహిత్ నిర్ణయం కూడా కీలకం కానుంది. ఫిబ్రవరి 20 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీలో టీం ఇండియా తన పోరాటాన్ని ప్రారంభించనుంది. దీనికి ముందు, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. ఈ వన్డే సిరీస్‌లో కూడా టీం ఇండియాకు రోహిత్ శర్మనే నాయకత్వం వహిస్తున్నాడు. ఈ సిరీస్‌లో రాణించడం ద్వారా తనపై వస్తోన్న విమర్శలకు రోహిత్ జవాబు చెప్పాలని అతని అభిమానులు గట్టిగా కోరుకుంటున్నారు.

# సెటైర్లు వేస్తున్న మిస్టర్ సైలెన్సర్



2025 ఛాంపియన్స్ ట్రోఫీ సమీపిస్తుండగా, పాట్ కమ్మిన్స్ తన వ్యాఖ్యలతో సంచలనం రేపాడు, ముఖ్యంగా విరాట్ కోహ్లీని టార్గెట్ చేస్తూ చేసిన సెటైర్లు వైరల్ అయ్యాయి. శుభ్‌మాన్ గిల్ ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌పై మాట్లాడుతూ, ఈ సిరీస్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి ప్రిపరేషన్‌గా కాకుండా, ప్రతీ మ్యాచ్‌ను గెలవడమే ముఖ్యమని పేర్కొన్నాడు. కోహ్లీ తనదైన శైలిలో బ్యాట్‌తో సమాధానం ఇస్తాడా లేదా అనే ఆసక్తి క్రికెట్ అభిమానుల్లో పెరుగుతోంది, ఇది ఛాంపియన్స్ ట్రోఫీ ముందు మరింత ఉత్కంఠను తీసుకొస్తోంది. 2025 ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ఇంకా రెండు వారాలే ఉండగా, టోర్నమెంట్‌కు సంబంధించి ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వన్డే ప్రపంచ కప్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న ఆస్ట్రేలియా, టీ20 ప్రపంచ కప్ గెలిచిన భారత్ ఈ మెగా టోర్నీలో ప్రధాన ఫేవరెట్‌లుగా నిలుస్తున్నాయి. భారత జట్టు దుబాయ్‌లో తమ మ్యాచ్‌లు ఆడనుండగా, మిగతా మ్యాచ్‌లు పాకిస్తాన్‌లో జరుగుతాయి. అయితే, క్రికెట్ ప్రపంచంలో ఎప్పుడూ ఏమి జరగవచ్చో ఊహించలేం, ముఖ్యంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్తాన్ వంటి బలమైన జట్లు పోటీలో ఉన్నప్పుడు ఫలితాలు తారుమారు అవుతూవుంటాయి. పియన్స్ ట్రోఫీ ప్రోమోషన్‌లో భాగంగా, ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఒక టీవీ వాణిజ్య ప్రకటనలో ప్రత్యర్థి జట్లకు సవాలు విసిరాడు. ఈ ప్రకటనలో, అతను కెమెరా ముందు స్లెడ్జింగ్ ప్రాక్టీస్ చేస్తున్నట్లు కనిపించాడు. బెన్ స్టోక్స్, ఆలీ పోప్, విరాట్ కోహ్లీ, క్వింటన్ డికాక్‌లకు ఉద్దేశించి సెటైరికల్ కామెంట్స్ చేశాడు. విరాట్ కోహ్లీపై వ్యాఖ్యానిస్తూ, "హే కోహ్లీ, నువ్వు ఇంత నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం నేను ఎప్పుడూ చూడలేదు" అంటూ అతని ఆటపై సరదాగా వ్యంగ్యంగా వ్యాఖ్యానించాడు. ఇది అభిమానుల్లో ఆసక్తిని పెంచింది, ప్రత్యేకించి కోహ్లీ తన ఆడతీరును క్రిటిక్ చేసే వారిపై ఎలా స్పందిస్తాడనే ప్రశ్న అందరికీ కలిగింది. ఇక, ఇంగ్లాండ్ వన్డే సిరీస్ గురించి భారత వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మాట్లాడుతూ, రాబోయే ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌పై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు. అతని ప్రకారం, ఈ సిరీస్‌ను ఛాంపియన్స్ ట్రోఫీ ప్రిపరేషన్‌గా చూడకుండా, ప్రతీ మ్యాచ్‌లో గెలవడమే ముఖ్యమని స్పష్టం చేశాడు. "మేము మంచి జట్టుతో ఆడుతున్నాము. ఈ మూడు వన్డేలు మాకు చాలా ముఖ్యమైనవి. మేము దీనిని ఛాంపియన్స్ ట్రోఫీ ప్రాక్టీస్‌గా తీసుకోవడం లేదు. ప్రతి సిరీస్ ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది కాబట్టి మేము ఈ సిరీస్‌ను గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము" అని గిల్ విలేకరులతో అన్నారు. భారత జట్టు మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో తలపడనుంది. ఈ సిరీస్ కోసం జస్ప్రీత్ బుమ్రా స్థానంలో హర్షిత్ రాణా జట్టులోకి వచ్చాడు. తొలి మ్యాచ్ గురువారం నాగ్‌పూర్‌లో, రెండో మ్యాచ్ ఆదివారం కటక్‌లో, చివరి మ్యాచ్ ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరగనుంది.

# కావ్య మాజీ ప్లేయర్ నయా రికార్డ్



రషీద్ ఖాన్ 633 వికెట్లతో టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు, డ్వేన్ బ్రావో రికార్డును అధిగమించాడు. వీ× కేప్ టౌన్ తరఫున టి20 లీగ్‌లో ఆడుతూ ఈ మైలురాయిని సాధించి, తన స్పిన్ మ్యాజిక్‌ను మరోసారి రుజువు చేసుకున్నాడు. 26 ఏళ్ల వయసులోనే ఈ ఘనతను సాధించిన రషీద్, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ సహా అనేక జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. అతని గూగ్లీ, లెగ్ స్పిన్ బ్యాట్స్‌మెన్‌కు సవాల్‌గా మారి, టీ20 క్రికెట్‌లో స్పిన్నర్ల ప్రాముఖ్యతను మరోసారి చాటింది. ఆఫ్ఘనిస్తాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ టీ20 క్రికెట్‌లో మరో అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా తన పేరు చరిత్రలో లిఖించుకున్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాలో జరుగుతున్న టి20 లీగ్‌లో వీ× కేప్ టౌన్ తరఫున ఆడుతూ, పార్ల్ రాయల్స్‌పై జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లు తీసి మొత్తం 633 వికెట్లు నమోదు చేశాడు. దీంతో వెస్టిండీస్ మాజీ క్రికెటర్ డ్వేన్ బ్రావో (631 వికెట్లు) రికార్డును అధిగమించాడు. కేవలం 26 ఏళ్ల వయసులోనే రషీద్ ఖాన్ ఈ ఘనత సాధించడం విశేషం. అతను 161 అంతర్జాతీయ టీ20 వికెట్లతో పాటు వివిధ దేశీయ, ఫ్రాంచైజీ లీగ్‌లలో 472 వికెట్లు పడగొట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్, అడిలైడ్ స్ట్రైకర్స్, ససెక్స్ షార్క్స్, ట్రెంట్ రాకెట్స్ వంటి జట్లకు ప్రాతినిధ్యం వహించిన రషీద్ తన స్పిన్ మ్యాజిక్‌తో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను అలరిస్తున్నాడు. తన ఈ అరుదైన రికార్డుపై రషీద్ మాట్లాడుతూ, "పది సంవత్సరాల క్రితం నేను ఇలాంటి ఘనత సాధిస్తానని ఊహించలేదు. టీ20ల్లో డ్వేన్ బ్రావో గ్రేట్ బౌలర్, అతని రికార్డును అధిగమించడం గర్వంగా ఉంది. భవిష్యత్తులో కూడా ఇలాగే అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తాను" అని పేర్కొన్నాడు. రషీద్ ఖాన్ మొత్తం 461 టీ20 మ్యాచ్‌లు ఆడి 18.08 సగటుతో ఈ రికార్డును సాధించాడు. కాగా, బ్రావో 582 మ్యాచ్‌ల్లో 24.40 సగటుతో 631 వికెట్లు తీసి ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్నాడు. రషీద్ తన మైలురాయి ప్రదర్శనతో %వీ×% కేప్ టౌన్ జట్టును ఫైనల్‌కు చేరే దిశగా నడిపించాడు. 199-4 స్కోరు చేసిన అనంతరం కేప్ టౌన్ బౌలింగ్‌తో 160 పరుగులకే పార్ల్ రాయల్స్‌ను ఆలౌట్ చేసి 39 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం రషీద్ ఖాన్ ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్నాడు. అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతూ, భారత క్రికెట్ అభిమానుల్లో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నాడు. అతని గూగ్లీ, లెగ్ స్పిన్ ప్రపంచవ్యాప్తంగా బౌలింగ్ విభాగంలో ఓ ప్రత్యేకమైన ముద్ర వేశాయి. టీ20 క్రికెట్‌లో ఇంకా ఎవరూ రషీద్ ఖాన్‌ను ఆపలేరనేది ఈ రికార్డు ద్వారా మరోసారి రుజువైంది. రషీద్ ఖాన్ మాత్రమే కాకుండా, అతని రికార్డు ప్రపంచ క్రికెట్‌లో లెగ్-స్పిన్నర్ల ప్రాధాన్యతను మరోసారి రుజువు చేసింది. టీ20 క్రికెట్‌లో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తన బౌలింగ్‌ను మెరుగుపరుచుకుంటూ, ప్రతి లీగ్‌లో తన ప్రభావాన్ని చూపిస్తున్నాడు.

# పంత్, రాహుల్..! అదృష్టం వరించేది ఎవరినో

2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టులో బ్యాటర్-కీపర్ ఎంపికపై రిషబ్ పంత్ మరియు కెఎల్ రాహుల్ మధ్య పోటీ మొదలైంది. రాహుల్ స్థిరత్వం మరియు క్రమబద్ధమైన ఆటను ప్రదర్శిస్తుండగా, పంత్ స్పిన్నర్లను శక్తివంతంగా తలపిస్తున్నాడు. మహ్మద్ షమీ తన అనుభవంతో పేస్ దళాన్ని నడిపించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ సిరీస్ భారత జట్టులో కీలక ఎంపికలపై కీలక ఆధారాలను ఇస్తుంది, తద్వారా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి మరింత శక్తివంతమైన జట్టు సిద్ధమవుతుంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టులో బ్యాటర్-కీపర్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే ప్రశ్న ప్రస్తుతం చర్చకు వస్తోంది. రిషబ్ పంత్ లేదా కెఎల్ రాహుల్, ఈ ఇద్దరి ఆటగాళ్ల మధ్య ఎంపిక గమనించినప్పుడు, టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మకు కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. గురువారం నుండి ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్ ఈ ఎంపికపై ఆసక్తికరమైన ఆధారాలను అందిస్తుంది. ఈ శిక్షణా సెషన్‌లో రాహుల్ తన బ్యాటింగ్ పరిమితులను పెంచే ప్రయత్నం చేస్తూ, వికెట్ కీపింగ్ కసరత్తులు కూడా నిర్వహించాడు. అతను అత్యంత ఖచ్చితత్వంతో వికెట్ కీపింగ్ చేయడానికి తన కసరత్తును పెంచుకుంటూ, భారత జట్టులో వికెట్ కీపర్‌గా తన స్థాయిని నిరూపించాడు. పంత్ బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాడు. ఒంటి చేత్తో సిక్సర్లు, చీకింగ్ ర్యాంప్‌లు, తన ట్రేడ్‌మార్క్ ఫాలింగ్ స్లాగ్, రివర్స్ స్వీప్‌లను చేస్తూ స్పిన్నర్లను అశ్రద్ధగా తలపించాడు. రాహుల్ తమ దృష్టిలో క్రమబద్ధమైన ఆటను ప్రదర్శిస్తాడు, అతని స్థిరత్వం భారత టాప్ ఆర్డర్‌లో ఉపయోగకరమైనది. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రాహుల్ బాగా రాణించాడు, 452 పరుగులు చేసినప్పటికీ, పంత్ అనౌన్స్ చేయని అనూహ్యత, శక్తి, పెద్ద స్కోర్లను సాధించగల సామర్థ్యం అతన్ని మరింత విలువైన ఎంపికగా మారుస్తుంది. ఇటీవల శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో, రాహుల్ 31, 0 పరుగులు చేశాడు, అయితే పంత్ మూడవ గేమ్‌లో 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు.



భారత జట్టు ఎంపికను కష్టతరంగా తీసుకోవడం, అందులో అయ్యర్‌కు నష్టం కలిగించే అవకాశం ఉంది. ఫాస్ట్ బౌలింగ్ విషయంలో మహ్మద్ షమీ తన అనుభవాన్ని చాటుకున్నాడు. సర్జరీ నుండి కోలుకున్న షమీ, పేస్ అటాక్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించాలని భావించాడు. అతను దాదాపు గంటన్నర పాటు పూర్తి వంపులో బౌలింగ్ చేశాడు, ఈ మధ్యలో కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో కలిసి ఈ సవాలను ఆస్వాదించాడు. ఇక యువ బౌలర్లు హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌ల పనిభారం తక్కువగా ఉన్నప్పటికీ, కోహ్లీ-రోహిత్ వైట్ బాల్ తో అద్భుతమైన ప్రదర్శన చేశారు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ దాడి చేస్తూ తమ దూకుడును కొనసాగించాడు, కోహ్లీ అద్భుతమైన డ్రైవ్‌లతో తన క్లాసిక్ శైలిని చూపించాడు. ఈ సిరీస్ భారత జట్టులో కీలకమైన ఎంపికలపై ప్రాథమిక ఆధారాలను అందిస్తూనే, 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి దారితీస్తుంది. రాహుల్, పంత్, షమీ, కోహ్లీ, రోహిత్ తదితర ఆటగాళ్ల ప్రదర్శన ఆత్మవిశ్వాసం పెంచుతుంది, మరింత కఠినమైన నిర్ణయాలను తీసుకోవడానికి వారికి అవకాశం ఇస్తుంది.

# అతను లేకపోతే ట్రోఫీపై ఆశలు వదులుకోవాల్సిందే..?



జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ అనిశ్చితి కారణంగా, భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలిచే అవకాశాలు 30-35% తగ్గాయని రవిశాస్త్రి, రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డారు. బుమ్రా 2024లో అద్భుత ప్రదర్శన ఇచ్చినా, గాయం కారణంగా ఆటకు దూరమయ్యాడు, దీంతో భారత బౌలింగ్ దళం దెబ్బతింటుందని విశ్లేషకులు పేర్కొన్నారు. మహ్మద్ షమీ తిరిగి జట్టులోకి రావడం సానుకూల సంకేతమని, అయితే బుమ్రా లేకుంటే యువ బౌలర్లు ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటారో అనుమానంగా ఉందని క్రికెట్ నిపుణులు చెబుతున్నారు. భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో విజేతగా నిలిచే అవకాశాలు తగ్గిపోయాయా? మాజీ క్రికెటర్లు రవిశాస్త్రి, రికీ పాంటింగ్ అభిప్రాయాలను బట్టి చూస్తే, జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ అనిశ్చితి భారత జట్టు విజయ అవకాశాలను 30-35% వరకు తగ్గించవచ్చని తెలుస్తోంది. భారత క్రికెట్ జట్టు కీలక పేసర్ బుమ్రా, 2024లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి, ఐసిసి పురుషుల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ తో పాటూ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. టి20 వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో అతను కీలక పాత్ర పోషించాడు. అయితే, జనవరిలో ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ టెస్ట్‌లో వెన్నునొప్పి కారణంగా ఆటకు దూరమయ్యాడు. భారత మాజీ కోచ్ రవిశాస్త్రి తన తాజా వ్యాఖ్యల్లో, బుమ్రాను త్వరగా జట్టులోకి తీసుకోవడం పెద్ద ప్రమాదమని హెచ్చరించాడు. అతను పూర్తిగా ఫిట్ కాకుండా ఒక్క టోర్నమెంట్ కోసం అతనిని బరిలోకి దింపితే దీర్ఘకాలిక సమస్యలు ఎదురవుతాయని అన్నారు. "బుమ్రా లేకుండా భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచే అవకాశాలు 30-35% తగ్గుతాయి. అతను ఉంటే డెత్ ఓవర్లలో అదనపు బలాన్ని అందించగలడు" అని శాస్త్రి అన్నారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. బుమ్రా గాయానికి కారణం అతని పనిభారం పెరగడమే కావొచ్చని, ముఖ్యంగా షమీ అందుబాటులో లేకపోవడంతో ఆ బాధ్యత మరింత పెరిగిందని ఆయన తెలిపారు. అయితే, షమీ పునరాగమనం భారతదేశానికి సానుకూల సంకేతమని పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. ఇంగ్లాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో షమీ ఫిట్‌నెస్, ఓవర్ల సామర్థ్యాన్ని పరీక్షిస్తారు. అతను పూర్తిగా ఫిట్‌గా ఉంటే, ఛాంపియన్స్ ట్రోఫీలో భారత పేస్ దళానికి అతను కీలక బలంగా మారుతాడు. బుమ్రా అందుబాటులో లేకుంటే, షమీ స్పెల్‌లు భారత విజయానికి ఎంతగానో ఉపయోగపడతాయని పాంటింగ్ పేర్కొన్నాడు. భారత జట్టు ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తమ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రయాణాన్ని ప్రారంభించనుంది. టోర్నమెంట్ ప్రారంభంలోనే పేస్ బౌలింగ్‌కు అనుకూల పరిస్థితులు ఉండే అవకాశం ఉండటంతో, బుమ్రా, షమీలతో కూడిన బలమైన పేస్ దళం భారత్‌కు విజయావకాశాలను మెరుగుపరచగలదు. భారత జట్టు విజయావకాశాలు బుమ్రా ఫిట్‌నెస్‌పై ఎంతగా ఆధారపడి ఉన్నాయో గత టోర్నమెంట్లలో స్పష్టమైంది. 2023 ప్రపంచకప్ ఫైనల్‌లో భారత బౌలింగ్ దళం ప్రత్యర్థి ఆస్ట్రేలియాపై ఒత్తిడి తెచ్చినప్పటికీ, తుది విజయాన్ని అందుకోవడంలో విఫలమైంది. అప్పుడు కూడా బుమ్రా ప్రధాన బౌలర్‌గా రాణించినప్పటికీ, అతనికి సరైన మద్దతు లభించలేదు. ఇప్పుడు కూడా, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో బుమ్రా లేకుంటే, భారత బౌలింగ్ దళానికి సమర్థవంతమైన ప్రత్యామ్నాయాలు అవసరం. మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి యువ బౌలర్లు ఉన్నప్పటికీ, బుమ్రా అందించే అనుభవం, నియంత్రణ, ప్రెజర్ హ్యాండ్లింగ్‌కు వారు దూరంగానే ఉన్నారు. ఇదే సమయంలో, బుమ్రా తిరిగి రావడంపై అతని శారీరక, మానసిక స్థితి కూడా కీలకమైన అంశం. గాయాల నుంచి కోలుకున్న తర్వాత ఒక ఆటగాడు పూర్తి స్థాయిలో రాణించడం అంత సులభం కాదు. దీనిపై రవిశాస్త్రి కూడా తన ఆందోళన వ్యక్తం చేశాడు. బుమ్రా గాయం అనంతరం పునరాగమనం చేసినా, అతని పేస్, యార్కర్లు, వరుసగా ఎక్కువ ఓవర్లు వేసే సామర్థ్యం ఎలా ఉంటుందనే ప్రశ్న ఎదురవుతుంది. భారత జట్టు మేనేజ్‌మెంట్ అతనిని బలవంతంగా ఆడించకుండా, అతని పూర్తి ఫిట్‌నెస్ నిర్ధారించిన తర్వాతే జట్టులోకి తీసుకోవడం మంచిదని విశ్లేషకులు సూచిస్తున్నారు.